క్లుప్తంగా

రేపు బండలాగుడు పోటీలు

చింతకొమ్మదిన్నె : మండలంలోని కొప్పర్తి గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా గురువారం బండలాగుడు పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. గ్రామంలో వెలసిన కోదండరామస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, 2 గంటలకు సీనియర్ వృషభరాజములకు బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, జడ్పీటీసీ పి.నరేన్ రామాంజులురెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు.

లయోలా పాల్‌టెక్నిక్ విద్యార్థుల ప్రతిభ



పఠాన్ ముస్తకీమ్‌కు ట్రోఫీని అందిస్తున్న కళాశాల కరస్పాండెంట్, తదితరులు

పులివెందుల టౌన్ : పట్టణంలోని లయోలా పాల్‌టెక్నిక్ కళాశాల విద్యార్థులు ఇటీవల హైదరాబాద్ ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ లెవెల్ ప్రాజెక్టు కాంపిటేషన్‌లో ప్రతిభ చూపారు. కళాశాలకు చెందిన పఠాన్ ముస్తకీమ్ మొదటి బహుమతి, ఏస్సేఅండ్ క్విజ్ కాంపిటేషన్‌లో ఆఫ్రిన్ మొదటి బహుమతి, ఇన్‌రీజినల్ ఇన్ నేషనల్ పోటీలో తొలి నందిని మూడవ బహుమతి, ఎస్. రోహిలా అస్పర్ కన్సోలేషన్ బహుమతి గెలుచుకున్నారు. విద్యార్థుల ప్రతిభ పట్ల కళాశాల కరస్పాండెంట్ ఆంటోని పాల్, కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ బ్రిట్టో, వైస్ ప్రిన్సిపాల్ విజయరాజు, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

పర్యావరణ సమతుల్యతకు మొక్కలు అవసరం



మొక్కలు నాటుతున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

వేంపల్లె : పర్యావరణ సమతుల్యతకు మొక్కలు నాటడంతోపాటు కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఓబుళరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక దళితవాడ ప్రాంతాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో కలసి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. నాటిన మొక్కలను బాధ్యతగా రక్షించుకోవాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఏ గ్రేడ్ సాధించడమే లక్ష్యం



రికార్డులను పరిశీలిస్తున్న లిప్ మానటరింగ్ అధికారి లక్ష్మీనారాయణ

పులివెందుల టౌన్ : లిప్ కార్యక్రమం ద్వారా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి ఏ గ్రేడ్ సాధించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని లిప్ మానటరింగ్ అధికారి లక్ష్మీనారాయణ తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఎర్రగుడిపల్లె జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో లిప్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి రికార్డులను, సాధనా పీరియడ్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదవడం, రాయడంలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిని ముందు వరుసలో ఉంచి మంచి ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామ వలంటీర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

వల్లూరు : మండల పరిధిలో ఖాళీగా వున్న గ్రామ వలంటీర్ పోస్టుకు అర్హత, ఆసక్తి వున్న అభ్యర్థులు ఈనెల 29వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ రఘు ఒక ప్రకటనలో తెలిపారు. లేబాక పంచాయతీలో ఓసీ(మహిళ)–1 ఖాళీగా వుందని తెలిపారు. గత ఏడాది జూన్ ఒకటి నాటికి 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయసు కలిగి 10 తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం వుందని తెలిపారు. దరఖాస్తు చేసుకున్నవారికి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏప్రిల్ 1న ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపికైన వారికి నియామక పత్రాలను అందించడం జరుగుతుందని తెలిపారు.

నేడు వైఎస్ఆర్ ఆసరా సంబరాలు

వల్లూరు : మండలంలోని గంగాయపల్లె ఏపీ మోడల్ స్కూల్ ఆవరణలో బుధవారం ఉదయం 10:30 గంటలకు వైఎస్ఆర్ ఆసరా సంబరాలు కార్యక్రమం జరుగుతుందని ఈవో పీఆర్‌డీ ప్రసాద్, వైఎస్ఆర్ క్రాంతి పథం ఏపీఎం శైలజ తెలిపారు. ఇందులో కమలాపురం ఎమ్మెల్యే పీ రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొని వైఎస్ఆర్ ఆసరా మూడవ విడతకు సంబంధించి మెగా చెక్కును పంపిణీ చేస్తారని తెలిపారు. మండల పరిధిలోని స్వయం సహాయక సంఘాల మహిళలు ఈ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని వారు కోరారు.

ఆటల వేదిక.. ఆనందాల వీచిక

- ఒకే ప్రాంగణంలో 10 రకాల క్రీడలు
- యుద్ధ ప్రాతిపదికన పనులు



క్రీడల ఖిల్లాగా ఇక పులివెందుల రూపుదిద్దుకోనుంది. ఇది ఎంతో మంది క్రీడాకారులకు వరంగా మారనుంది. సీఎం వైఎస్ జగన్ సంకల్పం, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిల కృషితో కోట్లాది రూపాయలతో పులివెందుల పట్టణంలో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఇందులో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన హాకీ ట్రాక్, స్టేడియం గాలరీ, కబడ్డీ, ఖో ఖో, టెన్నిస్, వాలీబాల్, అర్చరీలతోపాటు 10 రకాల గేమ్స్, స్పోర్ట్స్ మైదానాలను సిద్ధం చేస్తున్నారు. ఈ పనులను పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అధికారులకు సూచనలు, సలహాలు ఇస్తున్నారు. అలాగే వైఎస్సార్ క్రికెట్ స్టేడియం పనులు కూడా జోరుగా సాగుతున్నాయి. క్రీడలకు ఇక పులివెందుల నిలయంగా మారనుంది. – పులివెందుల



పూర్తయిన అకామిడేషన్ బ్లాక్



ఓపెన్ జిమ్ పరికరాలు



క్రికెట్ స్టేడియంలో పరిచిన పచ్చిక (గడ్డి)



చురుగ్గా హాకీ గాలరీ పనులు



సిద్ధం చేస్తున్న ఖోఖో, సాఫ్ట్‌బాల్ ట్రాక్ పనులు



ముస్తాబవుతున్న అర్చరీ భవన నిర్మాణం

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు



ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న వైఎస్ భాస్కర్‌రెడ్డి

పులివెందుల రూరల్ : అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యమని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వైఎస్ భాస్కర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక భాకరాపురంలో ఉన్న ఆయన నివాసంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికి ప్రజల సంక్షేమం కోసం ఆయన చెప్పిన పథకాలన్నింటిని నెరవేరుస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మా నమ్మకం మహిళా మణులే

- మూడవ విడత వైఎస్ఆర్ చెక్కు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి

చింతకొమ్మదిన్నె : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నమ్మకం మహిళా మణులే అని కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, సీకేదిన్నె జడ్పీటీసీ పి.నరేన్ రామాంజులురెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మూడవ విడత వైఎస్ఆర్ ఆసరాలో భాగంగా డ్వాక్రా మహిళలతో సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వం మహిళలకు అన్నింటా పెద్ద పీట వేసిందన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని మహిళలను మోసం చేశారన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డ్వాక్రా రుణాలను విడతల వారీగా మాఫీ చేస్తున్నారని తెలిపారు. మండలంలోని డ్వాక్రా సంఘాలకు సంబంధించిన మహిళలకు దాదాపు రూ.5 కోట్లు రుణాలను మాఫీ చేశారన్నారు. జగనన్న అమ్మ ఒడి ద్వారా తల్లులకు ప్రతి ఏటా రూ.15 వేలు ఇవ్వడంతో పాటు అర్హులైన వారందరికి ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లను నిర్మిస్తున్నామన్నారు. మీ ఓటు ఎంతో విలువైనదని శక్తివంతమైనదని ప్రతి ఒక్కరూ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను గుర్తించి రాబోవు ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడ ప్రభాకర్‌రెడ్డి, మాజీ గుత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కో కన్వీనర్ కళాయాదవ్, మండల ఉపాధ్యక్షుడు గజ్జల సుధాకర్‌రెడ్డి, ఎంపీడీఓ రవికుమార్‌రెడ్డి, ఏపీఎం వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



డ్వాక్రా మహిళలకు చెక్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

అతివలకే అగ్రతాంబూలం

ఎర్రగుంట్ల : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని సంక్షేమ పథకాల్లోనూ మహిళలకే అగ్రతాంబూలం వేసి మహిళా పక్షపాతిగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణపరిధిలోని ప్రొద్దుటూరు బైపాస్‌రోడ్డులో ఉన్న ఎస్వీ కల్యాణ మండపంలో ఆయన మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో మూడో విడత వైఎస్సార్ ఆసరా చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తామని చెప్పి మహిళలను నిలువునా మోసం చేశారన్నారు. అలాగే నారా లోకేష్ చేస్తున్న పాదయాత్ర ఆయనకు బరువును తగ్గించే యాత్ర అని, లోకేష్ పాదయాత్రలో ఎక్కడ కూడా ప్రజల సమస్యలను విన్న పాపాన పోలేదన్నారు. కేవలం ఆయన బరువు తగ్గించుకోవడానికే మాత్రం ఈ యాత్రను చేస్తున్నారని విమర్శించారు. మున్సిపల్ పరిధిలోని ఉన్న 497 మెప్మా పొదుపు సంఘాలకు రూ.4.15 కోట్లు, మండల పరిధిలో 699 సంఘాలు ఉండగా రూ.6.71 కోట్లు మూడో విడత వైఎస్సార్ ఆసర డబ్బులను అందించిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యర్రగుంట్లలో నాల్గు లైన్ల జాతీయ రహదారి, వలసపల్లి రోడ్డు, సెంట్రల్ లైటింగ్, నూతన మున్సిపల్ భవనం, నిరంతరం తాగునీటి పథకం అభివృద్ధి పనులు జరిగాయని అన్నారు. గతంలోని మంత్రిగా పనిచేసిన ఆదినారాయణ మున్సిపాలిటీని చేసి పన్నుల భారం వేశారే గానీ ఎక్కడ కూడా అభివృద్ధి చేయలేదని విమర్శించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు తమ్మిసెట్టి బాలయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ చంద్రకళ, ఎంపిడీఓ సానేపల్లి సూర్యనారాయణరెడ్డి మున్సిపల్ కమిషనర్ పిజగన్నాథ్, కో–ఆప్షన్ సభ్యులు డి.సూర్యనారాయణరెడ్డి, మెప్మా సీఓ విమల, వెలుగు ఏపీఎం జగదీశ్వరి, ఉప మండలాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, ఎస్ఐ వెంకటకృష్ణయ్య, హనుమనుగుత్తి ఎంపిటీసీ సభ్యురాలు సుజనదేవి, పార్టీ నాయకురాలు ఉమమహేశ్వరీ, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.



చెక్కును మహిళలకు అందజేస్తున్న ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, తదితరులు

టీడీపీ అసత్య ఆరోపణలు మానుకోవాలి

–విలేకరుల సమావేశంలో వైఎస్సార్ సీపీ నాయకుల మండిపాటు

కమలాపురం : టీడీపీ అసత్య ఆరోపణలు మానుకోవాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక వైఎస్సార్ సీపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 20వ వార్డు కౌన్సిలర్ ప్రమీల భర్త నీలం నరేంద్రను తాము బెదిరించామని టీడీపీ నాయకులు చెప్పడం హాస్యాస్పదం అన్నారు. నరేంద్ర తీసుకున్న అప్పును మాత్రమే అడిగామన్నారు. అంతే గాని దానికి రాజకీయ రంగు పులమడం మంచి పద్ధతి కాదన్నారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పుత్తా నరసింహారెడ్డికి మహానేత వైఎస్సార్ ఇచ్చిన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి ఆయన టీడీపీలో ఎలా హుందాగా చేరారో నరేంద్రను కూడా రాజీనామా చేసి టీడీపీలో చేరమని చెప్పామే తప్పా అతడిని బెదిరించలేదన్నారు. టీడీపీ నాయకులు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదన్నారు. డీసీసీబీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజుపాళెం సుబ్బారెడ్డి మాట్లాడుతూ తన వద్ద అప్పుగా తీసుకున్న డబ్బును మాత్రమే ఇవ్వాలని అడిగామే తప్పా, ఎన్నికల్లో పెట్టిన డబ్బులను అడగ లేదన్నారు. అతను కూడా తప్పకుండా రాజీనామా చేస్తానని, నా వద్ద తీసుకున్న డబ్బులు తిరిగి ఇస్తానన్నాడని ఆయన పేర్కొన్నారు. మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్‌సీ పుల్లారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు మహ్మద్‌సాదిక్, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ పొడదుర్తి రమణ, జడ్పీటీసీ సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మస్తానయ్య, ఆర్‌వీఎస్ఆర్, టీవీ సుబ్బరాయుడు, శంకర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు



ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్న ఆర్డీఓ

జమ్మలమడుగు : అంగన్‌వాడీ పోస్టుల ఖాళీలను ప్రతిభ ఆధారంగానే భర్తీ చేయడం జరుగుతుందని అభ్యర్థులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని ఆర్డీఓ జి.శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం స్థానిక ఆర్డీఓ ఛాంబర్‌లో జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, ముద్దనూరు ఐసీడీఎస్ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాల పోస్టులకు ఇంటర్వ్యూలను నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ శాంతికళ, ఐసీడీఎస్ అధికారులు ముంతాజ్ బేగం, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

గెజిట్ ఆధారంగానే డబ్బులు వసూలు చేయాలి

జమ్మలమడుగు : మున్సిపాలిటీ పరిధిలో కూరగాయాల మార్కెట్, బండ్లమెట్ట, బస్టాండ్ గేటు, కబేళాలకు టెండర్‌లలో పాల్గొన్న కాంట్రాక్టర్లు గజిట్ ఆధారంగానే ప్రజలు, వ్యాపారుల ఆటోల నుంచి డబ్బులను వసూలు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రామిరెడ్డి తెలిపారు. మంగళవారం మున్సిపాలిటీ కార్యాలయంలోని సభాభవనంలో టెండర్లను నిర్వహించారు. ఈ సందర్భంగా దినసరి కూరగాయాల మార్కెట్ సర్కార్ వారి పాట రూ.13,43,600 కాగా కాంట్రాక్టర్ పి.మహేశ్వరరెడ్డి 13,50,000 రూపాలయకు టెండర్ దక్కించుకున్నారు. బండ్లమెట్ట రూ.3,87,333 సర్కార్ వారి పాట కాగా ఆర్.సుధాకర్‌రెడ్డి రూ.4,88000 కైవసం చేసుకున్నారు. బస్టాండ్‌లో వాహనాలనుంచి గేట్ వసూలు చేసుకోవడం కోసం సర్కార్ వారి పాట రూ.2లక్షలు కాగా వి.రామలక్షుమ్మ రూ.5,66000 దక్కించుకుంది. కబేళ(మటన్‌మార్కెట్)లకు సర్కార్‌వారిపాట రూ.లక్ష కాగా రూ.2,11000 కె.షరిపున్నిసాబేగం దక్కించుకుంది. టెంటర్‌లను దక్కించుకున్నవారికి అదనంగా 18 శాతం జీఎస్టీ కలిసి మొత్తం చెల్లించవలసి ఉంటుందని సూచించారు.



వేలం పాట నిర్వహిస్తున్న మున్సిపల్ అధికారులు

విద్యార్థులకు క్రమశిక్షణ ముఖ్యం

కడప ఎడ్యుకేషన్ : విద్యార్థులకు క్రమశిక్షణ ముఖ్యమని.. స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ ద్వారా క్రమశిక్షణతోపాటు నైతిక విలువలు రూపుదిద్దుకుంటాయని సమగ్రశిక్ష జిల్లా ప్రాజెక్టు అధికారి అంబవరం ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కడప శంకరాపురం స్కౌట్ ప్రాంతీయ కార్యాలయంలో స్కౌట్ మాస్టర్ల, గైడ్స్ కెప్టెన్లకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులలో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక సేవ, దేశభక్తి పెంపొందించడానికి స్కౌట్ శిక్షణ ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. బేసిక్, అడ్వాన్స్‌డ్ శిక్షణ పొందిన వారే తమ విద్యార్థులకు సమగ్రమంగా శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. యూనిట్ లీడర్లు అందరూ సేవా భావం కలిగి క్రమశిక్షణతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కౌట్ అండ్ గైడ్స్ సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమీషనర్ లక్ష్మికర్, అసిసెంట్ సెక్రటరీ శివప్రసాద్ , ట్రెజరర్ రమణయ్య, ఏల్ఓసీలు, వెంకటేశ్వర్లు, శకుంతలమ్మ, శంకర మ్మ, ఎస్‌టిసిలు ఉపాదేవి, మోహన్‌రావు, ఎస్ఓసీలు శివప్రసాద్, రజియా బేగం, రెండు జిల్లాల స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సమగ్రశిక్ష జిల్లా ప్రాజెక్టు అధికారి అంబవరం ప్రభాకర్‌రెడ్డి

ఎన్ఎంఎంఎస్‌కు విద్యార్థుల ఎంపిక



విద్యార్థులకు పరీక్షా సామగ్రిని అందిస్తున్న విద్యానందరెడ్డి

లింగాల : మండలంలోని పెద్దకుడాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్ఎంఎంఎస్‌కు ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల హెచ్ఎం రామకృష్ణయ్య తెలిపారు. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సుందరేశ్వర్, యామినిలు ఎంపికయ్యారన్నారు. పాఠశాల తరపున విద్యార్థులకు జిప్ ఫైల్స్‌ను బహుకరించారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులకు పరీక్షా సామగ్రిని దొండ్లవాగు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకురాలు ఊటుకూరు ప్రభావతమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమారుడు విద్యానందరెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో దొండ్లవాగు, పెద్దకుడాల మాజీ సర్పంచ్‌లు వాసుదేవారెడ్డి, శ్రీనివాసరెడ్డి, హెచ్ఎం రామకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను గుర్తించడమే ప్రభుత్వ లక్ష్యం

వీరపునాయునిపల్లె : ప్రజా సమస్యలను గుర్తించడం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లె, వెల్దుర్తి, మిట్టపల్లె గ్రామాల్లో ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటి వద్ద ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరుపై వారిని అడిగి తెలుసుకోవడంతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పక్కా గృహాలు, విద్యుత్, భూ సమస్యలు, పింఛన్‌ల గురించి ఆయనకు తెలియజేశారు. సిమెంటు రహదారులు ఏర్పాటు చేయాలని కోరారు. వెల్దుర్తి గ్రామంలో తాగునీటి సమస్య ఉందని గ్రామస్తులు తెలియజేయగా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి హరీస్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో యువనాయకుడు సీకేదిన్నె జెడ్పీటీసీ నరేన్ రామాంజుల్‌రెడ్డి, రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, పౌరసరఫరాల డైరెక్టర్ గోపాల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, సర్పంచ్, విశ్వనాథ్, గడ్డంవారిపల్లె సహకార సంఘం అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, స్థానిక నాయకులు గంగిరెడ్డి, వెంకటరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, శివరామిరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, శ్రీనివాసులు, గుర్రయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



వృద్ధురాలి సమస్య వింటున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

అభివృద్ధే జగనన్న అజెండా

పెద్దముడియం : అభివృద్ధే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అజెండా అని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన పెద్దముడియం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మురుగుకాలువలు, రోడ్లపై నీరు నిలువడం, ఇళ్ల పట్టాలు ఇలా పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. మళ్లీ జగనన్నకు తమ ఆశీర్వాదాలు కావాలన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే ప్రజలందరూ కలిసి వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డినే మళ్లీ ముఖ్యమంత్రి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చవ్వా క్రిష్టారెడ్డి, సి.విశ్వనాథరెడ్డి, గ్యాస్ శివారెడ్డి, అంజిరెడ్డి, నసురుద్దీన్, షషి, సి.సుధాకర్‌రెడ్డి, ప్రణయ్‌రెడ్డి, మధుసుదన్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, చంద్రారెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.

నేడు గంగమ్మ జాతర

ఎర్రగుంట్ల : పట్టణ పరిధిలోని శాంతినగర్ కాలనీలో వెలసిన ఏరువాక గంగమ్మతల్లి (ఆవుల పబ్బం) గంగజాతర మహోత్సవం బుధవారం నుంచి ప్రారంభమై ఏప్రిల్ 3వ తేదీ వరకు జరగనుంది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. 29వ తేదీన గ్రామ దేవతలకు పూజలతో పాటు తదితర కార్యక్రమాలు ఉంటాయి. రాత్రి 12.30 గంటలకు పొలేటి గంగకు బోనం సమర్పిస్తారు. గురువారం మార్కెట్ యార్డు వద్ద తదితర పూజలు ఉంటాయన్నారు. శుక్రావరం ఉదయం గుడి వద్ద శ్రీపెద్దిరాజు కథ, మధ్యాహ్నం అమ్మవారి ఊరేగింపు ఉంటాయన్నారు. శనివారం ఉదయం పుట్టబంగారు తెచ్చు కార్యక్రమం, అలాగే జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల సమీపంలో బండలాగుడు పోటీలు తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఆదివారం పొలెటి యాగం, గ్రామ బోనాలు, మద్దిమాను నరుకుట తదితర కార్యక్రమాలు ఉంటాయన్నాని అలాగే సోమవారం ఉదయం అమ్మవారి దీవెన, తదితర కార్యక్రమాలతో ఆవుల పబ్బం మహోత్సవం ముగుస్తుంది.



అలంకరణలో గంగమ్మతల్లి అమ్మవారు

చెక్కు పంపిణీ

ముద్దనూరు : మండలంలోని ఉప్పలూరు గ్రామానికి చెందిన చాముండీకి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును మంగళవారం అందజేశారు. మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డిలు అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన చాముండీకి రూ.1.35 లక్షల చెక్కును అందించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు విశ్వనాథరెడ్డి, గుర్రప్ప, ఖదీర్, అంకాల్‌రెడ్డి, బాలవీరయ్య తదితరులు పాల్గొన్నారు.

విచ్చలవిడిగా పందుల సంచారం

ముద్దనూరు : మండల కేంద్రమైన ముద్దనూరులో రోజురోజుకు పందుల సంచారం విచ్చలవిడిగా మారుతోంది. ప్రతి వీధిలో పందుల సంచారం అధికమవుతుండటంతో స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మురికినీటి నిల్వలు వుండటంతో అంటురోగాలు సోకే ప్రమాదం వుందఅధికారులు తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



ప్రభుత్వ ఆఫీసుల వీధిలో పందుల సంచారం